# రిజిస్ట్రార్ పదవి ఎవరిని వరిస్తుందో..?

ఎస్వీయూ రిజిస్ట్రార్ రేసులో పలువురు ఆశావాహులు ..!

వివరాలు 2 లో



సూర్య

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 13 మార్చి 2024 | పేజీలు 9

## రాష్ట్రానికి చంద్రగిరి ఆదర్శం..!

**చంద్రగిరిలో ప్రారంభోత్సవాల పండుగ**

**200 కోట్ల రూపాయలతో అభివృద్ధి**

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి**



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్**

అభివృద్ధిలో రాష్ట్రానికే చంద్రగిరి ఆదర్శమని చంద్రగిరి వైసీపీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చంద్రగిరి మండలం పనపాకం, కల్ రోడ్డుపల్లి, ఎం.కొంగరవారిపల్లి, ఐతేపల్లి, అగరాల, కొటాల, చిన్నరామాపురం, కందులవారిపల్లి, నరిశింగాపురం, మిట్టపాళ్యం, రామిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాలలో సీసీ రోడ్లు, రైతు భరోసా భవనాలు, వైయస్సార్ సమావేశ మందిరాలు, తారు రోడ్లు, గ్రావెల్ రోడ్లు మోహిత్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆద్వర్యంలో జగనన్న ఐదు సంవత్సరాల పాలనలో చంద్రగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, ఏ గ్రామానికి వెళ్ళిన అభివృద్ధి కనబడుతోందని ఆయన తెలియజేశారు. అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఆపద వచ్చిన.... కష్టమొచ్చినా... పండగొచ్చిన చెవిరెడ్డి కుటుంబం ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంలా భావించి ఆదుకున్నారన్నారు.

మిగతా 2లో

# జగనన్న పేద ప్రజల అభిమానంతో జతకట్టాడు



వైఎస్ఆర్ చేయూత చెక్‌ను అందచేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి**

**పెనుమూరు,మేజర్ న్యూస్**

పేదల పక్షపాతి మహిళా సాధికారతే లక్ష్యంగా నడుచుకుంటున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల మనం తో వారి గుండెల్లో నిలిచి వారితో జతకట్టాడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. మంగళవారం పెనుమూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైయస్సార్ చేయూత బహిరంగ సభ నిర్వహించారు. మొదటగా ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళల చేత క్షీరాభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజా సంక్షేమ తన ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన ఏకైక నాయకుడు ఒక జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమీపించే వేళ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు బిజెపి జనసేన పార్టీలతో కుమ్మక్కై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు సతవిధాల ప్రయత్నిస్తున్నారన్నారు.

3లో..

## కుప్పం అభివృద్ధిలో రైల్వే కీలకం

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

3లో..



## పులివర్తి నాని గెలుపు... బీసీల తోనే సాధ్యం

4లో..

**మా నాన్న పులివర్తి నానికి**

## ఒక్క అవకాశం కల్పించండి

**టీడీపీ యువనేత పులివర్తి వినీల**

2లో..

## బాధ్యతతో ఎన్నికలు విధులు నిర్వహించాలి

**ఓటరు నమోదు అధికారి అదితి సింగ్**

4లో..

## మీ కష్టసుఖాలలో అండగా ఉంటా

**ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**



పార్టీలోకి చేరిన కార్యకర్తలతో పులవర్తి నాని

చంద్రగిరి, మేజర్‌న్యూస్

మీ కష్టసుఖాలలో అండగా ఉంటానని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కార్యకర్తలకు అభయమిచ్చారు. మంగళవారం ఆయన సమక్షంలో 70 కుటుంబాలు వైసీపీని వీడీ తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మిగతా 2లో

## యువతకు ఓటు హక్కుపై అవగాహన కలిగించండి

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**

18సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటుర్ గా నమోదు అయ్యి ఎన్నికల్లో ఓటు హక్కువినియోగించే కొనేల అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక డీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటుర్ గా నమోదు అయ్యి ఎన్నికల్లో ఓటు హక్కువినియోగించే కొనేల అవగాహన కలిగించాలన్నారు. ఈ సి ఐ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు డీఆర్డీఏ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకో వాలనే అంశంపై డీఆర్డీఏ,మెప్మా ఆధ్వర్యంలో గ్రామ ంలో ను పట్టణాల్లోను



3లో..

మొదటిపేజీతరువాయి....

## రాష్ట్రానికి చంద్రగిరి ఆదర్శం..!



నారా వారిపల్లెలో సైతం 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, డివిజన్ పార్టీ అధ్యక్షులు అగరాల దేవారెడ్డి, బోస్ చంద్రారెడ్డి, పసల నాగరాజు, చేగు ప్రశాంత్ గుప్తా, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మా నాన్న పులివర్తి నానికి ఒక్క అవకాశం కల్పించండి

**చిన్నగొట్టిగల్లు సమస్యలు పరిష్కారం నాన్న గెలుపుతోనే సాధ్యం... టీడీపీ యువనేత పులివర్తి వినీల్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**మానాన్న, చిత్తూరు జిల్లా తెలుగు దేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఒక్క అవకాశం ఇవ్వాలని తనయుడు పులివర్తి వినీల్ ప్రాధేయపడ్డారు. సోమవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన చిన్నగొట్టిగల్లు మండలం రాజువారిపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. జనసేన, టీడీపీ ఉమ్మడి జాబితాలోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. చిన్నగొట్టిగల్లు మండల సమస్యల పరిష్కారానికి మా నాన్న పులివర్తి నాని గారు చిత్తశుద్ధి కృషి చేస్తారని పులివర్తి వినీల్ తెలిపారు. విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రైతులు సమస్యలు పరిష్కారం కోసం పాటు పడింది తెలుగుదేశం పార్టీనే నని పేర్కొన్నారు. సబ్సిడీ తో వ్యవసాయ పనిముట్లు, ఎరువులు పంపిణీ చేసింది తెలుగు దేశం పార్టీ అని గుర్తుచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి రైతుకు రూ.20 వేలు అందిస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై జరుగు తున్న దాడులు, అక్రమ అరెస్టులపై పోరాటం చేస్తూ నా తండ్రి పులివర్తి నాని అండగా నిలుస్తున్నారు. ఓటమితో కృంగి పోకుండా గడిచిన 5 ఏళ్లుగా ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉన్నారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇస్తే ఖచ్చితంగా మార్పు తీసుకువస్తారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పేద ప్రజల అభిమానంతో జతకట్టాడు



అయితే ప్రజా నాయకుడిగా ఇచ్చిన మాట నిలబెట్టిన నాయకుడిగా ప్రతి ఇంటికి ఒక బిడ్డలా ఉన్న జగన్మోహన్ రెడ్డికి పేద ప్రజలే అభిమానమే జతకట్టి ఆయన గెలిపిస్తారని ఆయన అన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో, తన కుమార్తె కృపా లక్ష్మి ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిందని తన కుమార్తెను తమ ఇంటి బిడ్డల ఆదరించి నియోజకవర్గంలోని ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఒకటి ఎంపీ రెడ్డప్పకు, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి ఫ్యాను గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కి ఓటు వేయాలని ఆయన కోరారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పలుమార్లు122 బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందించి అందించారని మీరు రెండు ఫ్యాన్ గుర్తు పై బటన్ నొక్కి ఓటు వేయాలని సూచించారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమ్ములు ఒక వైఎస్ఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఇలాంటి ప్రభుత్వం మల్ల పేద ప్రజల కోసం రావాలంటే మీ అమూల్యమైన ఓటుతో మళ్ళా జగన్మోహన్ రెడ్డిని, సీఎం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. నేడు ప్రతి కుటుంబంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే అది ఒక వైయస్సార్ ప్రభుత్వం తోనే సాధ్యమైంది అన్నారు. అనంతరం మండలంలోని1943 మంది అక్కచెల్లములకు 4విడత వైఎస్ఆర్ చేయూత పథకం కింద మూడు కోట్ల 64 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఎంపీటీసీ యశోద రెడ్డి, జిల్లా కోఆప్షన్ మైనార్టీ మెంబర్ ఆమెన్ బాయ్, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, జడ్పిటిసి సభ్యుడు దొరస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ కోదండన్, ఎంపీటీసీలు సర్పంచులు మండల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల శాఖ అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది వాలంటరీలు సంఘమిత్రాలు మహిళా సంఘ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్టర్ పదవి ఎవరిని వరిస్తుందో.?



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా ప్రస్తుతం పని చేసినటువంటి ఆచార్య ఓయండి హుస్సేన్ దాదాపుగా మూడు సంవత్సరాల కాలం పదవిలో కొనసాగుతున్నారు. సాధారణంగా వర్సిటీ రిజిస్ట్రార్ పదవీకా లం ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాల కాలం ఉంటుంది. కానీ ప్రస్తుత రిజిస్ట్రార్ దాదాపుగా మూడు సంవత్సరాలు కాలం అలాగే పరిపాలన, ఆర్థిక అంశాలలో పూర్తిగా వర్సిటీ వెనుకబడిందని వర్సిటీ వర్గాలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నాయి. ఈనెల 15, 16 తేదీలలోపు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వనుండడంతో ఎస్వీయూలో రిజిస్ట్రార్ పదవి మార్పుపై ఆసక్తి నెలకొంది. ఎస్వీయూలో కుల సజీవులు ఛాంబర్ లో ఎంతోమంది అధ్యాపకులు, పరిశోధ కులు, బోధనేతర సిబ్బంది ఉద్యోగ ఆర్థికపరమైన ఫైల్స్ కనిపించకపోవడం సకాలంలో వాటిని క్లియరెన్స్ ఇవ్వకపోవడం వంటి తీవ్రమైన అపవాదు ప్రస్తుత రిజిస్ట్రార్ పై ఉంది. గత మూడు సంవత్సరాల కాలంలో ఎన్ఎంఆర్ లు, టైం స్కేల్ ఉద్యోగులు, శాశ్వత బో ధన, బోధనేతర సిబ్బంది వారి యొక్క సమస్యలను పలుమార్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి పరిష్కారం చూపకపోవడంతో కొంతమంది కొన్ని రోజులపాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో ఫిజిక్స్ విభాగానికి చెందిన ఆచార్య పి. శ్రీధర్ రెడ్డి పదవి కాలం ముగియడంతో అదే విభాగానికి చెందిన ఆచార్య ఓఎండి హుస్సేన్ ప్రభుత్వ పెద్దలు, జిల్లా మంత్రి అండదండలు, రిజర్వేషన్ కోటాలోని అంశాలు అన్నీ కలిసి రావడంతో రిజిస్ట్రార్ గా కొలువుదీ రారు. ఇటీవల కాలంలో కూడా ఆ పదవీ కాలాన్ని పొడిగింపు కోసం స్థానిక శాసన సభ్యుని సహకారంతో ఉన్నతాధికారులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ ఛాంబర్ ఒక నిగూఢ రహస్య నిధి లాంటిది. అందులో ఎన్నో అంశాలు ఎన్నో ఆర్థికపరమైన చిక్కుళ్ళు చేతులు తడిపితే, మారితే కానీ ఫైలు ముందుకు కదలని పరిస్థితి అని విద్యార్థి సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. ఆ ఛాంబర్ లో కనుమరుగయ్యాయని, వివిధ రకాలైన ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఇంజనీరింగ్ కళాశాల, సైన్స్ కళాశాల, ఆర్ట్స్ కళాశాల, మేనేజ్మెంట్ కళాశాల సీనియర్ ఆచార్యులు ఈ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలువురు ఆచార్యులు మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రభుత్వ పెద్దల ఇలాకాలకు చేరి తీరమైన స్థాయిలో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. వర్సిటీలో రిజిస్ట్రార్ పదవి ముళ్ళ కంప వంటిదని పలువురు ఆచార్యులు చెబుతున్న కానీ ... ఆ పదవిపై వారి మక్కువ మాత్రం చావకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ పదవిలో ఉన్నటువంటి ఆశ, అధికారం దర్పం, హోదా ఇతర అంశాలు వారి యొక్క అధికార దాహానికి పాఠాలు చెప్పడం మరిచి ఆచార్యులు మంత్రుల ఇండ్లకు క్యూ కట్టడం విడురంగా ఉందని విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలు విద్యార్థి సంఘాల నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన మేరకు సామాజిక న్యాయం నెలకొల్పే దిశగా ఉన్నతాధికారుల అధికార విభజన జరగాలని వర్సిటీ వీసీకి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ పదవిలో సమర్థుడు, పరిపాలన అనుభవం కలిగిన వ్యక్తి, అధికార నిర్వాహణలో విచక్షణ, వివక్షత చూపని వ్యక్తి సౌమ్యుడు నిరంతరం విద్యార్థి శ్రేయస్సుల కోసం, వర్సిటీ శ్రేయస్సు కోసం పనిచేసే వ్యక్తిని నియమించాలని వర్సిటీ వర్గాలు కోరుకుంటున్నాయి.

## ఎర్రచందనం కోసం అడవిలోకి చొరబడుతున్న ఆరు గురు అరెస్టు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**చంద్రగిరి సమీపంలోని భాకరా పేట అటవీప్రాంతంలో గొడ్డళ్లు, రంపాలతో చొరబడుతున్న ఆరుగురిని టాస్క్ ఫోర్స్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఏఆర్ ఎస్ ఐ మహేశ్వర నాయుడు టీమ్ భాకరాపేట అనంతపురం హై వే లోని ఒక ప్రయి వేటు కాలేజ్ ఎదురుగా ఉన్న అడవుల్లో కూంబింగ్ చేపట్టా రు. అక్కడ కొంతమంది వ్యక్తులు అడవుల్లోకి చొరబడు తు ండగా వారిని చుట్టుముట్టారు. పోలీసులను చూసి పారి పోయే ప్రయత్నం చేశారు. వారిలో ఆరుగురిని పట్టుకో గలిగారు. వారిని సత్యసాయి జిల్లాకు చెందిన ఆనేవాళ్ళ హరి (43), తిరుపతి రూరల్ కు చెందిన మురుగయ్య (27), తమిళనాడు కళ్లకురిచ్చికి చెందిన వెల్ మురుగన్ (46), ఏలుమలై (46), మురుగన్ తంగవేల్ (37), మహేంద్రన్ మురుగేషన్ (30) లను అరెస్ట్ చేశారు. తప్పించుకున్న మరో ఆరుగురు కోసం గాలిస్తున్నారు. పట్టుబడ్డ వారి నుం చి 3 బస్తాల్లో గొడ్డళ్లు, రంపాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌లో నమోదు చేయగా సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మీ కష్టసుఖాలలో అండగా ఉంటా ... పులివర్తి నాని



**చంద్రగిరి, మేజర్ న్యూస్ ...** తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయితీలో వార్డు మెంబర్ చల్లా ప్రేమ, చల్లా శివశంకర్, చల్లా శ్రీనివాసులతో పాటు 70 వైసీపీ సానుభూతి కుటుంబాలు పార్టీని వీడారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో సైకిల్ చెంతకు చేరారు. మంగళవారం ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ కూడలి నుంచి గాంధీపురం పంచాయితీ శ్రీనగర్ కాలనీలో వరకు పులివర్తి నాని ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పులివర్తి నాని ప్రసంగించారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప తర్వాత ఎక్కడా జరగలేదన్నారు. ఉమ్మడి అవిలాల పంచాయితీ అభివృద్ధి టీడీపీ అధికారంలో ఉండాగా జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి 900 కోట్లు ఖర్చు పెట్టానని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గాంధీపురం పంచాయితీ యుడిఎస్ కనెక్షన్లకు, రోడ్ల పనులకు కూడా లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. పేదలను మోసం చేయడానికి పంచాయితీ కార్యదర్శుల చేత మఠం భూములకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ పంపిణీ చేయించారు. పి.హెచ్.డి చేశానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యేకు మఠం భూములు పంచాయితీ కార్యదర్శులు ఇస్తే ఉపయోగం ఉండదన్న విషయం తెలియదా..? అని ప్రశ్నించారు. మఠం భూములకు పట్టాలు మంజూరు చేయాలంటే అసెంబ్లీలో తీర్మానం చేయాలని తర్వాత మఠం అధికారుల ద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఆ తర్వాత ప్రభుత్వానికి కొంత నగదు చెల్లిస్తే ఆ తర్వాత పట్టాలు మంజూరు చేస్తారని స్పష్టం చేశారు. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ పంపిణీ చేయించే బాధ్యత తీసుకుంటానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి మఠం భూములు, చెరువులు, వంకలు, వాగులు, ఎర్రచందనం, ఇసుక, మట్టి, కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లతో 5 వేల కోట్లు అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్నారని విమర్శించారు.ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యుల కోసం తుమ్మలగుంటలో పేదలు కట్టుకున్న ఇళ్లు తొలగించడం దుర్మార్గమన్నారు. ఎం.కే నాయుడు కాలనీలో మఠం భూముల్లో విల్లాస్ మఠం అధికారులకు కనిపించ లేదా? అని ప్రశ్నించారు. ఒక్క పరిశ్రమ లేక 20వేలు, 30 వేలు జీతాలు కోసం నిరుద్యోగులు పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కానీ, నియోజకవర్గంలో కానీ పరిశ్రమలు తీసుకువస్తానన్నారు. తుమ్మలగుంట, అవిలాల చెరువుల సంరక్షిస్తానని పేర్కొన్నారు. 35 రోజుల్లో ఎన్నికలు వస్తున్నాయని ఒక్క అవకాశం ఇవ్వాలని పులివర్తి నాని కోరారు.

**ఆయనను గెలిపించుకోలేకపోవడం మన దురదృష్టం ..**

గత ఎన్నికల్లో పులివర్తి నానిని గెలిపించుకోలేకపోవడం మన దురదృష్టమని పార్టీలో చేరిన వైసీపీ నాయకులు అన్నారు. మఠం భూములు రెగ్యులర్, హెవీ లైన్ మార్పు, డ్రైనేజీ, తాగునీరు, ఇంటికి పన్నులు ఇస్తామంటూ వైసీపీ నాయకులు లక్షలు డిమాండ్ చేస్తున్నారని వాపోయారు. చివరికి వైసీపీలో బాధిత నేతలకు కూడా పులివర్తి నాని అండగా నిలుస్తున్నారన్నారు. గాంధీపురం పంచాయితీలో గత ఐదేళ్లుగా అవమానిస్తున్నారని మన భవిష్యత్తు మన ముందే ఉందని పులివర్తి నానిని చూపిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. అతి పెద్ద నియోజకవర్గం చంద్రగిరిలో ఫోన్ చేస్తే రూపాయి లంచం లేకుండా పనులు జరిగే రోజులు దగ్గరలో ఉందన్నారు.

## మైనార్టీల సంక్షేమమే జగనన్న ధ్యేయం



మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

**కుప్పం, మేజర్‌న్యూస్ :**వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే మైనార్టీల ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, ముస్లిం మైనార్టీల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని కుప్పం వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలోలోనే మైనార్టీలకు న్యాయం జరిగిందని, జగన్ కు మైనార్టీలంటే ఎంతో అభిమానం ఉందన్నారు. ఇందుకు నిదర్శనం రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఏడుగురు ముస్లిం మైనారిటీలకు అవకాశం కల్పించడమేనని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలు, కులాలు, మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం వల్లనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి నేడు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, మండల కన్వీనర్ మురుగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యా సాగర్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలోం**

## ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు ఓటు హక్కుపై అవగాహన కలిగించండి



యువత ఓటర్లు ఎక్కువగా ఉండే కళాశాల లోను, 18 సం వత్సరాలు నిండిన యువత ఓటర్ గా నమోదు అయ్యేలా ర్యాలీలు,సదస్సులు,ఆట పాటు కార్యక్రమాల ద్వారా ఓటర్లు ఓటు హక్కు వినియోగం పై ప్రతి రోజు గ్రామ స్థాయిలోను,వార్డు స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కొత్తగా ఓటరు గా రిజిస్టర్ కాదలచుకున్నారా అయ్యితే ఇంకా ఆలస్యం ఎందుకు వెంటనే మీ ఆండ్రాయిడ్ ఫోన్ లోని గూగుల్ ప్లేస్టోర్ కు వెళ్లి ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్ లోడు చేసుకోండి. ఫార్మ్ 6 ను ఉపయోగించుకొని కొత్త ఓటర్ గా నామోదుకాండీ. మహిళా మేలుకో ఓటు వినియోగించుకో, ఓటు అమూల్యమైనది ఓటు హక్కు వినియోగించుకుందాం. మేము అందరము ఓటు హక్కును వినియోగించుకొంటాము ని డీఆర్డీఏ ఏర్పాటు చేసిన బోర్డ్ పై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అంతకు ముందు జ్యోతిరావు పూలే భనం నందు మహిళ సంఘాల సభ్యులు వేసి ముగ్గులను కలెక్టర్ తిలకించారు.

# శిక్షణతో ఉపాధికి ఊతం

**చేతి వృత్తులకు అత్యంత ప్రాధాన్యం...**
**కుట్టు మిషన్ల శిక్షణకు మహిళల ఆసక్తి**
**నియోజకవర్గ ప్రజలకు ఆర్థిక చేయూత లక్ష్యం**
**తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**
**అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన**
**శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణి**



సర్టిఫికేట్లను అందచేస్తున్న దృశ్యం



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**ఉపాధికి ఊతం ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గాంధీపురం ఎన్ ఆర్ ఐ స్కూల్ లో పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తిరుపతి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, ఇన్చార్జి జ్ఞాన శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన శిక్షణలో భాగంగా తిరుపతి రూరల్ మండలంలో 5 వేల మహిళలు టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. గతేడాది కూడా తిరుపతి రూరల్ మండలం పరిధిలో టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను ఆర్థికంగా చేయూత కల్పించేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేశారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రూరల్ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. విశ్వకర్మ యోజన ద్వారా చంద్రగిరి నియోజకవర్గంలో శిక్షణ పూర్తి చేసుకుని మహిళా అభ్యర్థులకు వారు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వకర్మ యోజన ద్వారా అనేక శిక్షణా కార్యక్రమాలను భారత ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. మేస్త్రీ, బార్బర్, కుమ్మరి తదితర చేతివృత్తులకు శిక్షణకు అవకాశం ఉందన్నారు. కాగా, ఎక్కువ మంది టైలరింగ్ లో శిక్షణ తీసుకుంటున్నారని తెలియజేశారు. భారత ప్రభుత్వం ఇప్పటికే అనేక మందికి శిక్షణలు ఇస్తూ.. ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. మాస్ సంస్థ అధినేత జ్ఞాన శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కుట్టుమిషన్, శిక్షణ సమయంలో రూ.500 లను వారి అకౌంట్ లో జమ చేస్తున్నట్లు తెలిపారు. రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. రూ.15 వేలు విలువ చేసే టూల్ కిట్‌ను అందజేస్తున్నట్లు తెలియజేశారు. శిక్షణలో మూడు పూటలా భోజనం సదుపాయం ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, ఎంపీటీసీ జయ కుమార్, అవిలాల సర్పంచ్ వెంకట రమణ, లింగేశ్వరనగర్ సర్పంచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం అభివృద్ధిలో రైల్వే కీలకం - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం అభివృద్ధిలో రైల్వే పాత్ర చాలా కీలకమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్లో ఏర్పాటుచేసిన వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి స్టాల్స్ ను కుప్పంలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కుప్పం నియోజకవర్గం ఎక్కువ శాతం అటవీ ప్రాంతం ఉందని, స్థానికంగా అనేకమంది చేతివృత్తుల వారిని ప్రోత్సహించేందుకు జాతీయస్థాయిలో మార్కెటింగ్ చేసుకోవడానికి రైల్వే శాఖ స్టాల్ ఓపెన్ చేయడం ఎంతో శుభ సూచకమన్నారు. చేతివృత్తుల కళాకారులు, గిరిజనులు మొదలైన వారు ప్రదర్శన విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా కుప్పం రైల్వేస్టేషన్ లో ఎంపిక కార్యక్రమానికి వచ్చినప్పుడు రైల్వే అధికారులకు కుప్పం, గుడిపల్లి రైల్వేస్టేషన్ లో మరుగుదొడ్లు, త్రాగునీరు ఇలా అనేక సమస్యలపై లెటర్ ఇవ్వడం జరిగిందన్నారు. రెండు రోజుల్లో రైల్వే అధికారులు స్పందించి రైల్వే అధికారులే స్వయంగా తనకు ఫోన్ చేసి మీరు ఇచ్చిన రిక్వెస్ట్ కు నిధులు కేటాయించినట్లు చెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రూ 2.49 కోట్లు శాంక్షన్ చేసినట్లు చెప్పారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన రిక్వెస్ట్ మేరకు రైల్వే అధికారులు నిధులు కేటాయించడం పై ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఉన్నతాధికారులచే ఇందిరనగర్ పంచాయతీలో విచారణ



విచారణ చేస్తున్న అధికారులు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్ :** జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ఇందిరానగర్ పంచాయతీకి చెందిన ఆడిపూడి ఆషా స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సంపర్పించారు. దీనిపై కలెక్టర్ లక్ష్మి షా స్పందించి డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ ను ప్రత్యేక అధికారిగా నియమించి విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని కోరారు. మంగళవారం డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్, డీపీఓ రాజశేఖర్ రెడ్డి, గూడూరు డిఎల్పిఓ వెంటరమణలు విచారణ చేపట్టారు. గతంలో ఇదే అంశంపై డీపీఓ, డిఎల్పిఓ విచారణ జరిపిన విషయం విధితమే! విచారణకు పంచాయతీ కార్యదర్శులు చిట్టిబాబు ,నరేష్, తిరుమల,హబీబ్, సర్పంచ్ సల్ల వీరభద్రయ్యలు,అర్జీదారులు పాల్గొన్నారు. అధికారులు రికార్డులను పరిశీలించి కొన్ని స్టేట్మెంట్‌లు తయారుచేశారు. ఈ సందర్భంగా పీడీ శ్రీనివాస్ ప్రసాద్‌ను మీడియా ప్రతినిధులు వివరాలు కోరగా కలెక్టర్ ఆదేశానుసారం విచారణ చేపట్టడం జరిగిందని,దీనిపై గతంలో డీపీఓ, గూడూరు డిఎల్పిఓ చేపట్టిన విచారణ నివేదికను కూడా పరిగణలోకి తీసుకుంటామని,పూర్వపరాలు పరిశీలించి తుది నివేదికను జిల్లా కలెక్టర్ కు వీలైనంత త్వరలో అందజేస్తామని, తుది నిర్ణయం కలెక్టర్ తీసుకుంటారని తెలిపారు. అర్జీదారు ఆషా మాట్లాడుతూ పొంతనలేని బిల్లులు,సంతకాలు పొంతన లేవని, బిల్ నందు జిఎస్టి నెంబర్లు లేదని, ఒకే చేతి రాత కలిగిన బిల్లులను తాను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకొచ్చానని ఆమె తెలిపారు. అర్జీ దారులను బెదిరించే విధంగా ప్రవర్తించడం బాధాకరమని ఆమె ఆవేదన చెందారు.

## టిడిపి నాయకుడు మృతి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మండలం అమ్మపల్లి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు పూలమాలేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ పొన్న జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్ సోదరులు నిధి వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేశారని మీరు సేవలు మరువలేమన్నారు. పార్టీకి తీరంలోట అన్నారు. కార్వేటి నగరం మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్దన్ రాజు, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శులు రాఘవ, నరేష్,మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి,నియోజకవర్గ కార్యదర్శులు అన్నామలై, మండల కార్యదర్శి మురళి, టిడిపి నాయకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ థామస్ రాక్షసుడు కాదు-టిడిపి



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ రాక్షసుడు కాదని, బ్రహ్మదేవునితో సమానమని టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి మోహన్ మురళి అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. సోమవారం కొంతమంది వైసీపీ చోటా నాయకులు టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్‌ను రాక్షసుడుగా విమర్శించడం పద్ధతి కాదన్నారు. డాక్టర్ వృత్తిలో రాణిస్తూ ఎంతోమంది ప్రజలకు సేవలు అందిస్తున్న డాక్టర్ థామస్ను విమర్శించడం విడ్డూరంగా ఉందని దీనిని వైసీపీ చోటా నాయకుల గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగులయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి మరకాల కుప్పం సుధాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరప్రసాద్, బూత్ కమిటీ కన్వీనర్ సన్ముగం, మండల కార్యదర్శి మురుగయ్య, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో కుప్పంలో పోలీస్ కవాతు



కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**కుప్పం, మేజర్‌న్యూస్:**త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కుప్పంలో కేంద్ర బలగాలు స్థానిక పోలీసులు రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. కుప్పం పట్టణంలోని ప్రధాన వీధుల్లో పోలీస్ కవాతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి కుప్పం డి.ఎస్.పి శ్రీనాథ్ కోరారు.

**గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు.

# పులివర్తి నాని గెలుపు... బీసీల తోనే సాధ్యం

### 2024 లో నానిని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం

### - అఖిల భారతీయ యాదవ్ మహాసభ ఏపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి చిట్టి బోయిన శంకర్ యాదవ్ వెల్లడి



మాట్లాడుతున్న శంకర్‌యాదవ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** చంద్రగిరి నియోజ కవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, చిత్తూరు టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని నీ 2024 ఎన్నికల్లో బీసీలందరూ ఐక్యత తో ఆయన్ని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని అఖిల భారతీయ యాదవ మహాసభ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిబోయిన శంకర్ యాదవ్ ధీ మా వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా శం కర్ యాదవ్ యువత శంకర్ యాదవ్ సేవ, బీసీ ప్రజలతో కలిసి పులివర్తి నానిని తన మంగళవారం మర్యాదపూ ర్వక ంగా శంకర్ యాదవ్ కలిశారు. ఈ సం దర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ రా నున్న ఎన్నికల్లో పు లివర్తి నానిని అఖండ మెజార్టీతో బీసీలందరూ ఏకమై గెలిపిం చుకుంటామని ఆశా భావం వ్యక్తం చేశారు. నానికి ఎల్లవేళలా బీసీలు అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. చంద్రగిరి నియోజ కవర్గ పరిధిలోని బీసీలను ప్రధానంగా యాదవ వర్గాన్ని ఒక్కచోట చేర్చి నాని గెలు పుకు సైనికుల పనిచేస్తా నన్నారు. అంతేకాకుండా నారా చంద్రబాబు నాయుడు తిరిగి సీఎం అయ్యేందుకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో నీ బీసీలను ప్రధానంగా యాదవ కుటుం బాలను యువతను మహిళలు ప్రధా నంగా ఓటర్లలో అవగాహన కల్పించి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు. అనంతరం నాని మా ట్లాడుతూ మొదటి నుంచి టిడిపికి బీసీలు అంటే వెన్నె ముక లాంటి వారిని వారికి అండగా ఉంటామని ప్రధా నంగా శంకర్ యా దవ్ లాంటి యువ నాయకుడు యా దవ లు రాజకీ యంగా ఎదిగేందుకు ముందుకు వస్తున్న తరుణంలో భవిష్యత్తు లో మంచి రాజకీయ యువ నా యకుడిగా శంకర్ యాదవ్ పేరు ప్రఖ్యాతులు సంపాది ంచుకో వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో శంకర్ యాదవ్ తో పాటు యువత శంకర్ యాదవ్ సేన ధనుంజయ రాజా సోము మోహన్ భాను పురుషోత్తం గణేష్ మాజీ ఎంపిటిసిలు సదాశివం విజయ్ టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి చంద్రశేఖర్ నాయుడు యువత బీసీలు శంకర్ యాదవ్ సేన పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ రాష్ట్ర సీసీ అవార్డు గ్రహీత మల్లీశ్వరి



అవార్డున అందుకుంటున్న వెలుగు సిసి మల్లీశ్వరి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలం వెలుగు సిసి మల్లేశ్వరికి ఉత్తమ రాష్ట్ర మహిళా సీసీ అవార్డు వరించింది. చిత్తూరులో నిర్వహించిన మహిళల దినోత్సవం కార్యక్రమంలో పిడి తులసి చేతుల మీదుగా ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధారాణి మాట్లాడుతూ మహిళలని అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందని మహిళల సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ప్రధానం చేయడం జరిగింది ఈ అవార్డు గుడిపాల మండల సిసి మల్లేశ్వరికి ఉత్తమ రాష్ట్ర సిసి అవార్డుగా లభించడం ఎంతో గర్భంగా ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సిసి మల్లేశ్వరి మాట్లాడుతూ తమ సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సీసీగా అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయా రంగాలలో కష్టపడి రాగలిగితే రాష్ట్ర ప్రభుత్వం తమ తమ సేవలను గుర్తించి అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ అవార్డు రావడం మండలానికి ఎంతో గర్వకారణం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు సిసి లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ సిసి అవార్డు మన మండల సీసీకి రావడం ఎంతో సంతోషంగా ఉందని తమ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం చేయడం ఎంతో గర్వకారంగా ఉందని సిసి లోకనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధారాణి, మండల వెలుగు సీసీలు, లోకనాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సంఘమిత్రాలు పాల్గొన్నారు.

## హెూటళ్లను ప్రారంభించిన మంత్రి రోజా

**తిరుమల, మేజర్‌న్యూస్:** సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించే విధంగా ఏపీ టూరిజం అధ్వర్యంలో మూడు కొత్త రెస్టారెంట్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. తిరుమలలో మూడు ప్రాంతాల్లో పర్యాటక శాఖామంత్రి రోజా టూరిజం హెూటల్స్‌ను రోజా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌లో ఆల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్టార్ హెూటల్ స్థాయిలో రూపురేఖలు మార్చి తిరుమలలోని అన్నమయ్య భవన్, బాలాజీ., నారాయణగిరి టూరిజం హెూటల్స్‌ను భక్తులకు అందుబాటులో తెచ్చామన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన ఆహారాన్ని భక్తులకు అందిస్తామని తెలిపారు. బోర్డు నిర్ణయించిన ధరలకే విక్రయాలు చేయనున్నామని తెలిపారు. తక్కువ ధరకే హెూటల్స్‌ను ఏపి టూరిజంకు లీజుకు ఇచ్చిన టీటీడీకి ధన్యవాదాలు తెలిపారు.



హెూటల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రోజా

### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

## పర్యాటక శాఖామంత్రి రోజా



శ్రీవారిని దర్శించుకున్న రోజా

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి సేవలో మంత్రి రోజా మంగళవారం విఐపీ విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. శ్రీవారి దర్శనం అనంతరం పర్యాటక శాఖామంత్రి ఆర్కే రోజా మీడియాతో మాట్లాడుతూ ప్రతి మహిళా బాధపడే విధంగా గీతాంజలి తన జీవితాన్ని చాలించడం చాలా బాధాకం మన్నారు. తనకు వచ్చిన ఇంటి పట్టాను ఆనందంగా మీడియాకు చూపడమే గీతాంజలి చేసిన తప్పా అని ప్రశ్నించారు. వి ఐ-టీడీపీ జనసేన సోసియల్ మీడియా ఎంత ఘోరంగా, వల్గర్ గా వేధింపులకు గురి చేసి చంపేశారని ఆరోపణలు చేశా రు. మహిళను గౌరవిస్తున్న ఈ పుణ్యదేశంలో ఇలాంటి ఘ టన చాలా దురదృష్టకరమని అన్నారు. గీతాంజలి చావుకు కారణమైన వారికి కఠినమైన శిక్ష ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థించానని తెలిపారు. టీడీపీ, జనసేన సోసియల్ మీడి యా బుద్ధి తెచ్చుకొని హద్దుల్లో ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. మహిళలను చులకనగా చూసే జనసేన టీడీపీ పా ర్టీలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపుని చ్చారు. వార్డ్ మెంబర్‌గా గెలవలేని లోకేష్‌కు జగన్‌తో పోటీ పడే శక్తి లేదని ఎద్దేవా చేశారు. సీఎం జగన్‌ను ఎదుర్కోలేక అందరూ ఏకమై గుంపుగా వస్తున్నారన్నారు. ఎంత మంది కూటమిగా ఏర్పడిన జగన్ ను అడ్డుకునే శక్తి లేదన్నారు. సీఎం జగన్ ద మ్మున నాయకుడని. రెండవ సారి సీఎం అవ్వడం ఖాయ మన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రతి పేదవాడి ఇంటి ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు డాక్టర్ చంద్ర మహేష్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో పాపసముద్రం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ చంద్ర మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆరోగ్య హెల్త్ కార్డు ద్వారా 25 లక్షలు వరకు వైద్యం ఉచితంగా చేసుకోవచ్చని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆయన ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని డాక్టర్ చంద్ర మహేష్ తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఎండ తీవ్రత ఎక్కువగా కావడంతో ప్రతి ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. ఎక్కువ త్రాగునీరు త్రాగడం వల్ల వడదెబ్బ బారి నుండి తమ కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర మహేష్ ,చంద్ర, రుక్మిణి, ప్రభావతి ,బుజ్జమ్మ, సోనియా, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ చంద్ర మహేష్

### పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

**గుడిపాల, మేజర్‌న్యూస్:**

గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 223వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పేద ప్రజ లు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అన్నా క్యాంటీన్ భోజన వితరణ బెంగళూరు వాస్తవుల లిక్విన్ డెవలపర్స్ దేవరాజు నాయుడుచే భోజన విస్తరణ చేయడం జరిగింది. గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, రవి నాయుడు, పాల్గొన్నారు.

### కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా కంబాల వెంకట్రాంరెడ్డి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా కంబాల వెంకట్రాంరెడ్డిని విజయవాడ రాష్ట్ర కిసాన్ మోర్చా పార్టీ ఆఫీసు నందు నియామక పత్రం అందజేసినట్లు చిత్తూరు జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు జాగర్లమూడి చంద్రశేఖర్ నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం గడ్డూరు గ్రామానికి చెందిన కంబాల వెంకట్రాం రెడ్డి భారతీయ జనతా పార్టీకి చేసిన సేవలు గుర్తించి చిత్తూరు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా ఈనెల మూడవ తేదీ విజయవాడ రాష్ట్ర కిసాన్ మోర్చా పార్టీ ఆఫీసులో నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. డాక్టర్ నక్క రామచంద్రయ్య, పెద్దపంజాణి బిజెపి మండల జనరల్ సెక్రెటరీ గడదేశి వెంకటరమణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాయలం ఎల్లా రెడ్డి, ఓసూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో ఎన్నికలు విధులు నిర్వహించాలి : ఓటరు నమోదు అధికారి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు బాధ్యతతో విధులు నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి అదితి సింగ్ స్పష్టం చేశారు. సెక్టోరల్ ఆఫీసర్స్, సూపర్ వైజర్స్, బి.ఎల్.ఓ లకు ఎన్నికల విధుల నిర్వహణపై మంగళవారం కచ్చపి ఆడిటోరియంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను పారదర్శంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కగా చేపడుతున్నామన్నారు. తమకు కేటాయించిన విధులను అందరూ సక్రమంగా నిర్వహించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. బి.ఎల్. ఓ. రిజిస్ట్రర్ ను వినియోగించాలని, నియోజకవర్గంలో 267 పోలింగ్ బూతులల్లో అన్ని చోట్ల చేయాల్సిన ఏర్పాట్లు ఇప్పటికే చేస్తున్నామని చెప్పారు. అందరూ ఒకసారి సరి చూసుకోవాలన్నారు. ఓటర్ స్లిప్పులు పంపిణీ కూడా జాగ్రత్తగా చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల్లో విధుల్లో అందరూ చక్కగా పనిచేసి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఓటర్ నమోదు అధికారి, అర్బన్ తహసిల్దార్ వెంకట సూర్యనారాయణ రెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహసీల్దార్ అశోక్ రెడ్డి, ఎఈఆర్వోలు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.





కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు... మాట్లాడుతున్న అదితిసింగ్



# కుప్పంలో పలు రైళ్ల నిలుపుదలకు చంద్రబాబు లేఖ..

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రైల్వే స్టేషన్ పరిధిలో పది రైళ్లు నిలుపుదల చేయాలంటూ రైల్వే అధికారులకు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైల్వే అధికారులకు మంగళవారం లేఖ రాశారు. కుప్పం పర్యటనకు వచ్చిన రైల్వే అధికారులకు కుప్పం నియోజక వర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చంద్రబాబు రాసిన లేఖను రైల్వే అధికారులకు అందించారు. కుప్పం ప్రాంతం నుంచి విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యో గులు చెన్నై, బెంగళూరు నగరాలకు వెళ్తూ అక్కడ ఉపాధి పొందుతున్నా రని, వారి సౌకర్యార్థం ఈ రైళ్లను నిలుపుదల చేయాలని ఆయన కోరారు.

# రెజ్లింగ్ పోటీలకు జట్టు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 20 రాష్ట్ర రెజ్లింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక చేశారు. మంగళవారం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి ఆర్ శ్రీధర్, డి.ఎస్.డి.ఓ సయ్యద్ సాహెబ్ చేసి జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రెజ్లింగ్ క్రీడాకారులు దేహదారిద్యంతోపాటు మానసికంగా కూడా దృఢంగా ఉన్నట్లయితే పోటీలలో మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. క్రీడాకారులు అందరూ ప్రతి రోజు ప్రాక్టీస్ చేయడం వల్ల మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ పోటీలలో ఎంపికైన జట్టు వివిధ విభాగాలలో బి సాయి తేజ,ఏ హేమంత్ ,ఎన్ గోపి, కే భార్గవ్ నందకుమార్,పి సుమన్,టి మహేష్,ఏ ఆనంద్,డి లీలా మోహన్, పృధ్వి ,ఎన్ జ్యోతి ప్రకాష్, పి కార్తీక్,ఎస్ మహేష్ ,ఏ నాగరాజు ,బి రాజేష్ ఉన్నారు. ఈనెల 20, 21వ తేదీలలో చిత్తూరులో జరిగే రాష్ట్ర రెజ్లింగ్ పోటీలలో వీరు పాల్గొంటారని రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సురేష్, గోపి నాయుడు పాల్గొన్నారు.



# మహిళా వర్సిటీలో ఓటర్ల జాగృతి కార్యక్రమం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్, రీజినల్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఎస్ఎస్ ఆదేశాలతో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ 5 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాధవి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 16 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై. అనిత ఆధ్వర్యంలో ఓటర్ల జాగృతి కార్యక్రమన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రేణుక మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువత విధిగా ఓటు హక్కును వినియోగించుకుని సరైన పాలకులను ఎంపిక చేసుకొని, మంచి వ్యక్తులను ఎంపిక చేసుకోవాలన్నారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఓటుకు మాత్రమే ఉందని, అందువల్ల తమ ఓటు హక్కును వినియోగం అత్యుత్తమ ధర్మం అని తెలిపారు. డాక్టర్ వై.అనిత మాట్లాడుతూ విద్యావంతులమైన మనము ఓటు హక్కు గురించి తెలుసుకోవడమే కాకుండా తెలియని ఎంతో మందికి దీని విలువను తెలుసుకోవాలన్నారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ 5 ఎన్ఎస్ఎస్ యూనిట్ 16 వాలంటీర్స్ పాల్గొన్నారు.







# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్:** రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా నాయుడుపేట పట్టణం అమరా గార్డెన్ లోని మక్కా మసీదులో నాయుడుపేట మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్యే కిల్లవేటి సంజీవయ్య ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ధారా రవి, కావేరి పాకం అశోక్ కుమార్, పాలేటి నాగార్జున, దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి,పాపాడి చంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్,భావన్,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, కటకం జయరామయ్య,అన్నమేడు చంద్రారెడ్డి,పేట చంద్రారెడ్డి, షేక్ రహంతుల్లా, గంధవల్లి సిద్దయ్య,గంధవల్లి భరత్, పేర్నాటి రాహుల్ ,షేక్ జిలాని, షేక్ రఫీ, చెందేటి వెంకటేశ్వర్లు, చేవూరు చెంగయ్య, సాదు మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వేప కుప్పంలో పులివర్తి నానికి ఘన స్వాగతం

**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** మండలంలోని వేప కుప్పం గ్రామంలో తెదేపా నాయకుడు చిన్న స్వామి రెడ్డి గ్రామ దేవత గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే మంగళవారం తెదేపా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కొత్త వేప కుప్పానికి చేరుకున్న పులివర్తి నానికి తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు తెదేపా తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ దేవత గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో నాయకులు చిన్న స్వామిరెడ్డి, ఉమాపతి నాయుడు, జనార్ధన్ చౌదరి, నరసింహా రెడ్డి, గంగాధర్ రెడ్డి, సోము రాయల్, కల్లూరు ప్రభాకర్ రాయల్, కోటేశ్వర్ రెడ్డి, కుప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు తెలుగుదేశం పార్టీతోనే ఉన్నత పదవులు...

**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** దళితులు రాజకీయంగా కానే కాకుండా అన్ని రంగాలలో తెలుగుదేశం పార్టీతో ఎన్నో ఉన్నత పదవులు పొందారని ఆ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గెలుపు కోసం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కమ్మపల్లి పంచాయతీలోని దేశూరి కండ్రిగ, హరిజనవాడ మహన్న వారి పల్లి దళితవాడ,కమ్మపల్లి దళితవాడలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు పూజలు చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రజలకు అందించనున్న సూపర్ సిక్స్ పథకాల తో కూడిన కరపత్రం అందరికీ అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అత్యుత్తమ పదవులైన లోక్ సభ స్పీకర్ గా దళితుడైన జియంసి బాలయోగిని, రాష్ట్ర అసెంబ్లీ స్పీకరుగా ప్రతిభా భారతిని నియమించిన ఘనత టిడిపిదే అన్నారు. ఎందరిలోనూ రాజకీయ చైతన్యం కలిగించి పలు పదవుల అలంకరణకు దారి చూపింది తెలుగుదేశం



పార్టీ అన్నారు. రాష్ట్రంలో దళితులపైన జరుగుతున్న దాడుల పైన ఆందోళన వ్యక్తం చేశారు. బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రగిరిలో పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలవాల్సిన అవసరాన్ని తేల్చి చెప్పారు. అదేవిధంగా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రావలసిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు తగీరు మధు, మణికంఠ,మాజి సర్పంచ్ రవి కుమార్, రాజా,శేషాద్రి ప్రసాద్, మహేష్, రాజశేఖర్, వెంకటరామయ్య, రామ్మూర్తి, మహేష్, జ్ఞాన శేఖర్ చిట్టటమ్మ, గిరిజమ్మ, విజయనిర్మల, నాగమ్మ పాల్గొన్నారు.

# గ్యాస్ పైప్ లైన్ గుత్తేదారులకు మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణ పరిధిలో ఇటీవల జరుపుతున్న ఇంటింటికి గ్యాస్ పైప్‌లైన్ తవ్వకాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనేకమంది కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేయడంతో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి మంగళవారం సత్వర పరిష్కారంగా గ్యాస్ పైప్‌లైన్లకు సంబంధించిన డిప్యూటీ రీజనల్ హెడ్ అనిల్ కుమార్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ ఆనందలతో సమావేశం నిర్వహించి మున్సిపల్ శాఖ సిబ్బంది పర్యవేక్షణలోనే పైప్‌లైన్ గోతులను తీయించాలని, తీసిన గోతులను నాణ్యమైన విధంగా పూడ్చివేయాలని హెచ్చరించారు. అలా చేయక పోతే వారి బ్యాంక్ గ్యారంటీ క్లైమ్ చేయబడునని తీవ్రంగా హెచ్చరించారు.





## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని వివిధ పంచాయతీలకు సంబందించిన ముఖ్యమంత్రి సహాయనిధి లక్షా నలభైవేలు విలువ గల చెక్కులను నేడు విద్యుత్, గణుల శాఖా మంత్రి వ్యక్తిగత కార్యదర్శి మునితుకారాం ఒక కార్యక్రమంలో పంపిణీ చేశారు. చింతమాకులపల్లి గ్రామపంచాయతీ బయ్యపల్లి కి చెందిన కెంపిలి దీక్షిత్ కు 50వేలు, లద్దిగం కి చెందిన నాగరత్నమ్మకు 60 వేలు,చౌడేపల్లి, నాయనివారిపాళ్యంకు చెందిన యలకపల్లి స్వీటికి 30వేలు రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, యం.పి.పి గాజుల రామ్మూర్తి, సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ,వై.కా.పా మండలాధ్యక్షులు కూరపర్తి అంజిబాబు,సర్పంచులు భరత్ వరుణ్, ఓబుల్ రెడ్డి, విజయకుమారి,రఘునాథ్ రెడ్డి ,యం.పి.టి.సి తొండా్శ్రీరాములు, వై.కా.పా యస్సి సెల్ అధ్యక్షుడు గోవిందయ్య , నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం సంత ఆవరణలో అభిషే అభిషేక పండుగ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక బీసీ కాలనీలో వద్ద వెలసిన బేతేలు షారోన్ చర్చ్ 20వ అభిషేక పండుగ మంగళవారం రాత్రి అభిషేక పండుగను యెహోవా యీరే టెంపుల్ వ్యవస్థాపకులు నంద్యాల నుంచి పేగులు జాషువా, చెన్నై చెందిన థామస్ చాకో, మాట్లాడుతూ దేవుని యొక్క వాక్యాలను వివరించారు. దేవుని యొక్క కీర్తిని వివరించి దేవుని మహిమలను వివరించారు. రోజులకు స్వస్థత కొరకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అభిషేక పండుగలో పాల్గొన్న వారందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆశీర్వాదం, మోసెస్ బాలన్, బాబు, వివిధ ప్రాంతాల నుంచి విశ్వాసకులు పాస్టర్లు పాల్గొన్నారు. పండుగలో పాల్గొన్న వారందరికీ అన్నదాన కార్యక్రమం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.

## క్యాన్సర్ బాధితులకు ఎమ్మెల్సీ కంచర్ల ఆర్థిక సాయం...



**కుప్పం, మేజర్‌న్యూస్:** గత కొన్ని ఏళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ రూ. 30 వేలు ఆర్థిక సాయం చేశారు. కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని తంబిగానిపల్లి కి చెందిన సత్తి, నందిని దంపతులకు జన్మించిన కవల పిల్లలు ప్రవీణ్ (4) పవన్ (4) కొన్నేళ్లుగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడంతోపాటు వైద్య చికిత్స నిమిత్తం రూ. 30000 అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి మెరుగైన వైద్య సదుపాయాలకు చర్యలు తీసుకుంటామని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, వార్డ్ కౌన్సిలర్, టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో సాయుధ బలగాల కవాతు



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయం ఆసన్నమౌతుంది. ఎన్నికల సంఘం ముందస్తు చర్యలకు ఉపక్రమించింది. ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా సద్వినియోగం చేసుకునేందుకు పోలీసు శాఖలో అనేక చర్యలు, అవగాహన చర్యలు చేపడుతుంది. ఈ క్రమంలో భాగంగా తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని బూదూరు, తనియాలి, ఏకొల్లు, దొరవారిసత్రం గ్రామాలలో మంగళవారం సాయుధ బలగాల కవాతు కార్యక్రమం జరిగింది. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎవరికి వారుగా ప్రలోభాలకు గురికాకుండా సద్వినియోగం చేసుకునేందుకు సాయుధ బలగాలు ప్రజల్లో ఆత్మస్థైర్యం కలిగించారు. అదేవిధంగా ఆ గ్రామాల్లోని ప్రజలు దృశ్యాలను చూసి జరగబోవు ఎన్నికలు కట్టుదిట్టంగా నిర్వహిస్తారని చర్చించుకున్నారు. ఈ సందర్భంగా నాయుడుపేట రూరల్ సీఐ జగన్ మోహన్ రావు, దొరవారిసత్రం ఎస్సై తిరుమల రావు సారథ్యంలో ఈ సాయుధ బలగాల కవాతు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలలో భయాందోళన వీడి మనోధైర్యం కల్పించారు వీరితోపాటు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రాజేష్, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చేశారు

### టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ ఆరోపణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** డిప్యూటీ మేయర్ హెూదాలో అభినయ్ రెడ్డి తిరుపతి, తిరుమలలో చక్రం తిప్పుతూ.. తండ్రితో కలిసి తిరుమలలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు భూమన అభినయ రెడ్డి తిరుమలను వ్యాపార పునరావాస కేంద్రంగా మార్చుతూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారని టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ ఆరోపించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా చేసుకుని తిరుమలలో వ్యాపారస్తులు హాకార్స్ లైసెన్సులు ఒకచోట నుండి మరొక చోటుకి మార్చుకోవడానికి కోట్ల రూపాయలు చేతులు మారి దోచుకున్నారన్నారు. గతంలో తిరుమలలో వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న వారికి, తిరుమల పవిత్రతను కాపాడడానికి 2003లో అప్పటి టిడిపి ప్రభుత్వం 856, 528 జీవోలను తీసుకొచ్చిందన్నారు. కానీ జీవోలను నిబంధనలు తుంగలో తొక్కి వారికి అనుకున్న వారికి అనుకూలమైన వారికి అనుకున్న చోట కావలసినంత తీసుకొని ఇష్టానుసారంగా లైసెన్సులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలు లేకుండా ఉత్తర్వులను ఏవి లెక్కచేయకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తూ లైసెన్సులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. తిరుమలలో వ్యాపారాలు చేసుకోవడానికి అనుమతులు పుట్టిస్తున్నారన్నారు. ఈ ఆరోపణలపై టీటీడీ చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి స్పందించి వివరణ ఇవ్వాలని, లేకపోతే కేంద్ర దర్యాప్తు సంస్థలచే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీటీడీ ఉద్యోగుల ఇళ్ల కేటాయింపులో కూడా తమకు కావాల్సిన వారికి అనుకూలంగా ఉన్న ప్రాంతంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేశారన్నారు. అర్హులకు వేరే ప్రాంతంలో అనర్హులకు నచ్చిన ప్రాంతంలో మంజూరు చేశారన్నారు. వీటిని చూసిన కొంతమంది ఉద్యోగులు ఆవేదనకు గురయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో దామ మురళి, లక్ష్మి, రేవతి, తులసి, నరేష్ కుమార్ రెడ్డి, నాగప్రతాప్, చంద్ర, మునిరాజ పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా

### - నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని తయ్యూరు గ్రామపంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని తెలుగు



తమ్ముళ్లు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ డాక్టర్ పొన్న యుగంధర్ సంయుక్తంగా మన ఇంటికి మన థామస్ కార్యక్రమం చిన్న తయ్యూరు గ్రామంలో చేపట్టారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క గడప తొక్కారు. మహిళలు మంగళ హారతులు పట్టి నీరాజనం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపికి ఒకసారి ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జయశంకర్ నాయుడు రుద్రప్ప నాయుడు మునివర్ధన్ నాయుడు, రమేష్ నాగరాజు, వెంకటరమణ, మధు, తిరుమల రాజ్ కుమార్ స్వామినాథ్, చార్లెస్, తెలుగు తమ్ముళ్లు, జనసేన సైనికులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో ఆర్సీ పురం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఆర్సీపురం అభివృద్ధి పథంలో నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముడు కుమారుడు చెవిరెడ్డి ద్యానేష్ రెడ్డి అన్నారు. మండలంలోని నెన్నూరు, నడవలూరు, గంగిరెడ్డిపల్లి, సి రామాపురం సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను మంగళవారం ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి జెడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి లతో కలిసి చెవిరెడ్డి ద్యానేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సచివాలయ పరిధిలో 66 పనులు గాను 6 కోట్ల 90 లక్షలు రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. సమావేశ మందిరాలు, గ్రంథాలయాలు, స్మశాన వాటికల అభివృద్ధి, రచ్చబండలు, సిమెంట్ బల్లలు, యోగ ధ్యాన మందిరాలు, ఆర్ఓ ప్లాంట్లు వంటి అనేక రకాల పనులను గ్రామాల చేపట్టి అభివృద్ధి చేశామన్నారు. ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే సి రామాపురం ధర్మరాజు ఆలయంలో వైయ



స్సార్ చేయూత చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1225 మంది అక్క చెల్లెమ్మలకు నాలుగో విడత వైయస్సార్ చేయూత కింద 2 కోట్ల 29 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా జమ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రత్యూష, ఏపిఎం రాధమ్మ, ఎంపీటీసీ మునీంద్ర యాదవ్, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సర్పంచ్లు అనసూయమ్మ, గణపతి రెడ్డి, కమ్మ కండ్రిగ వైఎస్ సర్పంచ్ వేణు, మాజీ సర్పంచ్ జ్యోతి, డివిజన్ అధ్యక్షుడు అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రావిళ్ల వారి పల్లె పంచాయతీ కన్వీనర్ వెంకటేష్, యశ్వంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 13వ వసంతం పూర్తి చేసుకొని 14వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా వి.కోట మండలంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి పార్టీ శ్రేణులు అందరూ నివాళులు అర్పించారు తదనంతరం కూడలిలో ఏర్పాటుచేసిన వై.యస్.ఆర్.సిపి జెండాను పోల్ పూలతో పార్టీ తోరణాలతో పెద్ద ఎత్తున అలంకరించి వై.యస్.సిపి జెండాను పార్టీ నాయకులు ఎగురవేశారు తదనంతరం అక్కడే ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఆవిర్భావ దినోత్సవ నుండి అనేక కష్టాలు నష్టాలు ఎదుర్కొని పార్టీని ముందుకు తీసుకొని వచ్చి 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలతో మారంగించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు, గర్భిణీలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలు ఫలహారాలు, బ్రెడ్ అందజేశారు. ఎన్‌విజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలురు ఉన్నంత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్నంతో విద్యార్థులకు యన్.వి.జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్లు పెన్నులు అందజేశారు.విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యంపిపి కె యువరాజు, రాష్ట్ర కార్యదర్శి పి.యన్. నాగరాజ్, మండల కన్వీనర్ బాలగురునాథ్, జిల్లా పరిషత్ సహాదారులు సీనియర్ నాయకులు గౌస్,వైస్ యం.పి.పి లక్ష్మారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ కిషోర్ రెడ్డి, వి కోట మండల సర్పంచులు యం.పి.టి సిలు,వార్డు మెంబర్లు,రెస్కో డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎస్సీ సెల్ ,బీసీ సెల్ అధ్యక్షులు యన్.వి.జి టీం సభ్యులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరులో నాయుడుపేట పోలీస్ స్టేషన్ నందు హెూమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న తడగల వర ప్రసాద్ చలివేంద్రం ప్రారంబించారు. ముందుగా వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి తండ్రి తడగల వెంకటయ్య జ్ఞాపకార్ధంతో చలివేంద్రం ప్రారంభించారు. అలాగే మహిళలకు పసుపు కుంకుమ దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు యువత పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో జరిగింది. మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, శోభ, సహదేవన్ పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించి ఆమోదించారు. అజెండా అంశాల్లో భాగంగా జాతీయ కాలుష్య నియంత్రణ మండలి వారి జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద 2023-24 రెండవ దశలో భాగంగా జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ వారు ఆమోదించిన పనులను చేయుటకు, నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన కూరగాయల మార్కెట్, జంతువధశాల, ఎన్టీఆర్ బస్టాండ్, కాసు బ్రహ్మానంద రెడ్డి బస్టాండ్లలో గుత్త వసూళ్ల కోసం నిర్వహించిన వేలం పాటల్లో హెచ్చు పాటదారుడికి గుత్తు వసూలు చేసు కొనుటకు, ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం కేటగిరి వారిగా పారిశుధ్య సిబ్బందికి పెంచిన వేతనాలను చెల్లించుటకు, ఇతర అజెండా అంశాలు, టేబుల్ అంశాలను కమిటీ ఆమోదించింది. సమావేశంలో ఎంఈ గోమతి, ఏసీపీ రామకృష్ణుడు, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నవరత్నాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు



**సోమల, మేజర్‌న్యూస్:** నవరత్నాల పథకాలతో పేద ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెలుగులు నింపారని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 14 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ ప్రభాకర ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా, సర్పంచ్లు, రాజేశ్వరి,జయరాం,సురేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ వసంతమ్మ,వైసీపీ సీనియర్ నేతలు శీలం బాస్కర్, బెంగళూరు సాంబయ్య, వెంకటరమణ, పీఎల్ఆర్ రాజారెడ్డి, శ్రీరాములు, మొగిళప్పగారి శ్రీనివాసులు, చక్రపాణీ, సురేంద్ర, మహమ్మదాలీ జిన్నా, మెకానిక్ బాషా, నాగేంద్ర రెడ్డి, రమణయ్య, టీచర్ రమణ, బగ్గిడీ నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## వాకాడులో నేదురుమల్లి విగ్రహం ఏర్పాటు



**వాకాడు మేజర్‌న్యూస్:** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి స్వగ్రామ మైన వాకాడు లో ఆయన విగ్రహం బుధవారం ఆవిష్కరణ జరుగనున్నందున నేదురుమల్లి వర్గీయులు, అనుచరులు, అభిమానుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జనార్దన్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణకు రానున్నారు. వారితో పాటు తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గురుమూర్తి, జిల్లాలోని పలువురు ఎమ్మెల్యే లు హాజరు కానున్నారు. తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జనార్దన్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ జరుగుతున్నందున గూడూరు నియోజకవర్గం పరిధిలోని కోట, వాకాడు, చిట్ట మూరు చిల్లకూరు, తదితర మండలల్లోని నేదురుమల్లి అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి ప్రజలకు అండగా నిలుస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ ప్రజలకు హామీ ఇచ్చారు. గూడూరు పట్టణంలోని వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక బనిగిసాహెబ్ పేట ప్రాంతంలో ఏర్పాటై ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద వైకాపా నియోజక వర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్, స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, పార్టీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు నాయకులు, కార్యకర్తల నడుమ వేడుకలు జరుపుకున్నారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి మరియు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి కులాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ పూర్తి చేశారని కీర్తించారు. అదేబాటలో ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ మరణించిన తరువాత జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్,టిడిపి వంటి పార్టీలు అనేక ఇబ్బందులకు గురిచేసినా ధైర్యంగా ముందడుగు వేశారన్నారు. ప్రజలే నా వాళ్ళు అంటూ ముందుకు కదలడంతో నేడు దేశంలోనే గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల ఇబ్బందులు గుర్తించి ఆ ప్రకారంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల హృదయాల్లో జగన్ నిలిచిపోయారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం వైకాపాకే సాధ్యమైందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మేరిగ మురళి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చేవూరి విజయమోహన్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు,మల్లు విజయకుమార్ రెడ్డి,కోడూరు మీరారెడ్డి,నాశిన నాగులు,బత్తిని విజయకుమార్, కొండూరు సునీల్ రెడ్డి,బాబు రెడ్డి,మగ్దూం మొహిద్దీన్, పూర్ణచంద్ర,అశోక్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,కుమార్ రాజా, అన్నంమురళి, హాషిమ్, సాయి, ముని తదితరులు పాల్గొన్నారు.

## పేదలు జగన్ వైపే ఉన్నారు....

### డక్కిలిలో వైకాపా ఆవిర్భావ వేడుకలు

**డక్కిలి మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకల ను డక్కిలి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆ పార్టీ నాయకులు. ఈ సందర్భముగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జెఎస్సి మండల ఇన్చార్జి చింతల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి తన వైకాపాను పేదల కోసం స్థాపించారని వారి అభివృద్ధి సంక్షేమం గ్రామ పాల నకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని కూటములు కట్టిన పేద వర్గాల కూటమి జగన్ వైపే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెలకంటి చెంచయ్య, వైకాపా మం డల ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి,దువ్వూరు రవీంద్ర రెడ్డి, ఎమ్మెల్ నారాయణరెడ్డి, దాసరి పోల య్య, రాపూరు చిరంజీవి,ఘట్టమనేని శ్రీనివాస్ నాయుడు, నావురు కోటేశ్వరరావు, శ్రీహరి రెడ్డి, కోళ్లపూడి వేణుగోపాల్, భాస్కర్ నాయుడు, రమణారెడ్డి, ప్రభాకర్ బాబు, సర్వేపల్లి రత్నయ్య, గోవర్ధన్ నాయుడు, మామిడి శ్రీనివాసులు,తోట శంకర్ రెడ్డి,పాపయ్య,పొదిలి రమణయ్య, సోషల్ మీడియా ప్రతినిధి పచ్చురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## శివకురుబూరులో లేగ దూడల ప్రదర్శన



**శాంతిపురం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వ ర్యంలో మంగళవారం శాంతిపురం మండలంలోని శివకురుబూరు గ్రామము నందు "లేగ దూడల ప్రదర్శన" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఏపీఎల్డిఏ కార్య నిర్వాహణాధికారి డా బాల సుబ్రమణ్యం, తిరుపతి వారు పాడి రైతులకు దూడల పెంపకం, పోషణ మరియు యాజమాణ్య పద్ధతుల గురించి అనగాహణ కల్పించారు. లేగ దూడల ప్రదర్శన ఏర్పాటు చేసి సరి అయిన జాతి లక్షణాలు, వయసుకు తగ్గ బరువు, ఆరోగ్యంగా ఉన్నటు వంటి దూడలను గుర్తించి పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులను శాంతిపురం మండల జడ్పిటిసి శ్రీనివాసులు అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఉపసంచాలకులు డా మృణాలిని,చెంగుబల్ల ఎంపీటీసీ రమేష్, డా చాహత్తుల పలువురు పాల్గొన్నారు.

# ఓటరన్నా మేలుకో... సమాజాన్ని మార్చుకో

**శాంతిపురం మేజర్ న్యూస్:** ఓటు విలువ తెలిసినవారు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటారని అది సమాజాభివృద్ధికి దోహద పడుతుందంటూ శాంతిపురంలో మంగళవారం అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఓటరు చైతన్యంపై ర్యాలీ నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఓటర్ ర్యాలీ ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ నినాదాలు చేశారు. మనం వేసే ఓటు సమాజాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఓటు యొక్క విలువను దాని బలాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి" ఓటును" గెలిపించాలని కోరారు. ప్రపంచంలో ప్రతి దేశం అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలంటే ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలంటే ఓటు అనే ఆయుధాన్ని అందుకు ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఈ ఆయుధమే ప్రతి ఒక్కరిని చైతన్య వంతులుగా చేస్తూ ఆర్థిక సామాజిక రాజకీయ పరంగా అవకాశాలు కల్పిస్తుందన్నారు. కేవలం ఒకటే కదా అని మనం ఇంట్లో కూర్చుంటే రేపు మనకు అభివృద్ధి పరంగా అందే సంక్షేమ పథకాలు మన దాకా చేరవని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యానికి ఇరుసు లాంటి ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలంటూ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎర్రచందనం స్వాధీనం... ముగ్గురు స్మగ్లర్ల అరెస్ట్

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి రాబడిన సమాచారం మేరకు మంగళంపేట పులిచెర్ల రోడ్డులో ఈరోజు ఉదయం 11 గంటల సమయంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా మంగళంపేట వైపు నుంచి ఒక కారు పోలీసులను చూసి తప్పించుకొని పోవుటకు ప్రయత్నించగా సదరు కారు యొక్క డ్రైవర్ అదుపుతప్పి పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టి దానిలో ఉన్న నలుగురు పారిపోయారు ముగ్గురు స్మగ్లర్లు పట్టుబడ్డారు. పట్టుబడ్డ స్మగ్లర్లను విచారించగా తమిళనాడుకు చెందిన స్మగ్లింగ్ చేసే కూలీలుగా పనిచేస్తున్నట్టు తెలిపారు. 46.5 కిలోల ఎర్రచందనం దుంగలు, ఐదు గొడ్డళ్ళు, ఒక కొడవలి, రంపం, వేయింగ్ మిషన్, కత్తి స్వాధీనం చేసుకున్నారు. కారు డ్రైవర్ సహా ముగ్గురు పారిపోయారు. ప్రమాదంలో దెబ్బలు తగిలిన మురగన్ జు హాస్పిటల్‌కు పంపగా కొలందయ్, (47)ధర్మపురి పెరుమాళ్ళ (41) ఇద్దరు ఎర్రచందనం కూలీలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిపట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలన్నీ ఏకమైనా వైసీపీదే విజయం

**దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా పేదలకు సంక్షేమం అందిస్తున్నది వైసిపి ప్రభుత్వం - ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరుగునున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా వైసీపీదే విజయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలో జరిగిన వైకాపా 14వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. తొలుతాయన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే అమలు చేశారని కొనియాడారు. వైసీపీ ఆవిర్భావం వల్లనే రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నట్లు ప్రజలు నమ్ముతున్నారనిఆయన తెలిపారు. వలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేనివిధంగా పరిపాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చారని తెలిపారు. నవరత్నాలు లో భాగంగా కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు అగ్ర తాంబూలం ఇస్తుందని తెలిపారు. 50శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేసినట్లు తెలిపారు. తమ అధినేత సీఎం జగన్ మోహన్ రెడ్డి మీకు మేలు జరిగి ఉంటేనే ఓటేయండి అని అడుగుతున్నారని తెలిపారు. చంద్రబాబు,పవన్ లు ధైర్యం ఉంటే అలా అడగ్గలరా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని, జగన్మోహన్ రెడ్డి మరో సారి రాష్ట్ర ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, కౌన్సిలర్లు ధారారవి, షేక్‌షబ్బీర్, కావేరిపాకం అశోక్‌కుమార్, దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి, పాలేటి నాగార్జున,సరిత,కో ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, వైసీపీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఈదా రత్నశ్రీ, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ దశరథరామిరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు బైన మల్లికార్జున్ రెడ్డి, కటకం జయరామయ్య,అన్నమేడు చంద్రారెడ్డి,పేట చంద్రారెడ్డి, షేక్ రహంతుల్లా, చెందేటి వెంకటేశ్వర్లు, పేర్నాటి రాహుల్, చేవూరు చెంగయ్య, షేక్ జిలాని, షేక్‌రఫీ,బాబు, పిల్లాసిమణి, సాదు మోహన్ పాల్గొన్నారు.





# సంస్కృతి, తెలుగు భాషలను సంరక్షించడమే అకాడమీ లక్ష్యం

**- ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి**
**- భారతీయ భాషలపై జాతీయ సదస్సు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, భారతీయ భాషా సమితి న్యూఢిల్లీ, సంస్కృత భారతి ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభా భవనంలో భారతీయ భాషా జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ జాతీయ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి, విశిష్ట అతిథిగా డా.సుదర్శన బేలూరు అకడమిక్ డీన్ ప్రొ.టి.వి. రాఘవాచార్యులు ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ, సమ్మేళనం కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్ సీతారామ శర్మ, అడిషనల్ కోఆర్డినేటర్ డా. కనపాల కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీపార్వతి మాట్లాడుతూ తెలుగు భాషను సంరక్షించడం, తెలుగు భాషలో ఉన్న గొప్ప గ్రంథాలలోనో విషయాలను ఆధునిక తరానికి అందించాలన్నారు. ప్రత్యేకించి సంస్కృత తెలుగు భాషల్లో పరిశోధన చేయడం ద్వారా సంస్కృత భాషను తెలుగు భాషను సంరక్షించడమే ఈ సంస్కృత తెలుగు అకాడమీ ముఖ్య లక్ష్యమని వివరించారు. ఈ సమ్మేళనాన్ని సంస్కృత విశ్వవిద్యాలయంలో నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని విసిని ఆమె అభినందించారు. విశిష్ట అతిథిగా సుదర్శన బేలూరు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ చాట్ జిపిటి మొదలైన అంశాల ద్వారా ఆధునికతరంలో భాషను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో అనే అంశాన్ని తెలియజేశారు. మానవ జీవనంలో భాషా ప్రాముఖ్యత ఎంతో ఉందని, అటువంటి భాషను చక్కగా నేర్చుకోవాలన్నారు. అకడమిక్ డీన్ ప్రొ.టి.వి.రాఘవాచార్యులు, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్జే రమాశ్రీ భారతీయ భాషలు, భారతదేశపు ఔన్నత్యాన్ని వర్ణించారు. అనంతరం సభాధ్యక్షులు విసి ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత భాషతో పాటుగా భారతీయ భాషలను సంరక్షించాలనే సత్సంకల్పంతో ఈ జాతీయ సమ్మేళనాన్ని నిర్వహించామని చెప్పారు. ప్రతి విద్యార్థి కూడా వారి వారి మాతృభాషను సంరక్షిస్తూ, సంస్కృతం అభివృద్ధి కొరకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా డా.ఎస్.ఎల్.సీతారాం శర్మ, అడిషనల్ కోఆర్డినేటర్‌గా డా.కనపాల కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతం, తెలుగు, మలయాళం, కన్నడ, తమిళ్, మరాఠీ, బెంగాలీ, ఒడిస్సా, మైథిలి, అవధి భాషల్లో అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పరిశోధన పత్రాలను సమర్పించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నూతన రైలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే నూతనంగా తీసుకువచ్చిన కేరళలోని కొల్లం నుంచి తిరుపతి వరకు నూతన ట్రైన్‌ను అలాగే తిరుపతి రైల్వే స్టేషన్‌లో జన ఔషదీ కరణ కేంద్రాన్ని మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి ఎంపీ గురుమూర్తి, స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతి నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. అతి తక్కువ ధరకు అన్ని రకాల మందులు జన ఔషది కేంద్రల్లో లభిస్తాయని పేర్కొన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విభజన చట్టంలోని అనేక హామీలను సైతం మోడీ అమలు చేశారని గుర్తు చేశారు. శ్రీవారి దీవెనలు ప్రజల ఆశీస్సులతో మరో మారు నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ పిసి రాయలు, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్, సామంచి శ్రీనివాస్, మల్ల కుప్పం శేఖర్, పెనుబాల చంద్రశేఖర్, డాక్టర్ శ్రీహరి రావు, పాటిబండ మురళి, ప్రభాకర్ నాయుడు, జనార్దన్ రెడ్డి, కవిత, అనూష, టి. సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.







## ఐదుగురి అరెస్టు.. రెండు నాటు తుపాకులు స్వాధీనం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం సర్కిల్ పరిధిలో వెదురుకుప్పం మండలం నక్కలదిన్నెకు చెందిన ఐదుగురు నిందితుల వద్ద రెండు నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి నరసింహమూర్తి తెలిపారు. చిత్తూరు ఎస్పీ జావా ఆదేశాల మేరకు గ్రామాల్లో తనిఖీ నిర్వహిస్తుండగా నక్కల దీన్నే వద్ద ఐదు మంది నిందితుల వేటకు వెళుతుండగా వారి వద్ద దాడులు నిర్వహించి రెండు నాటు తుపాకులు నిండుతులను అదుపులోకి తీసుకున్నారు. గ్రామాలలో నాటుసారా ఆ సాయం కార్యక్రమాలు జరుగుతుంటుంటే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ దాడుల్లో పాల్గొన్న సిబ్బందికి అవార్డు ఇచ్చేందుకు ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్తిబాబు, వెదురు ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుపతి ఎమ్మెల్యే సీటు టిడిపి జనసేనకి ఇవ్వాలి




తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: తిరుపతిలో తెలుగుదేశం పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, ఈ నేపథ్యంలో తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును టిడిపి కి గాని జనసేనకు గాని కేటాయించాలని పార్టీ అధినాయకత్వానికి టిడిపి నాయకులు బుజ్జిబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతికి తెలుగుదేశం పార్టీకి 40 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందని, ఈ నేపథ్యంలో తిరుపతి ఎమ్మెల్యే సీటు టిడిపి, లేనిపక్షంలో పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించాలన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారకరామారావు గతంలో తిరుపతి నుంచి పోటీ చేసి గెలిచా రని, అప్పటినుంచి టిడిపికి వెన్నుధన్నుగా ఉంది తిరుపతి ఎమ్మెల్యే ఎంపీ బిజెపికి ఇస్తాను అనడం దుర్మార్గమైన చర్య అన్నా రు. ఎంపీ సీటు బిజెపి ఇచ్చిన, ఎమ్మెల్యే సీటు టిడిపికి, టిడిపి పొత్తుతో కలిసి నడు స్తున్న జనసేనకు కచ్చితంగా ఇచ్చి తీరా ల్సిందే అన్నారు. లేనిపక్షంలో తిరుగు బాటుతో ప్రజలు మనోభావులు దెబ్బతిం టాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి లో బలమైన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారని, పార్టీ సింబల్ లేకుండా గతంలో జరిగిన ఎన్నికలకు ఎప్పుడు వెళ్లలేదన్నారు. నాయకులు పార్టీలు మారిన కార్యకర్తలు మాత్రం పార్టీని వేదుక నమ్ముకుని ఉన్నారని, ఎమ్మెల్యే సీటు బిజెపికి కేటాయించడం పట్ల పార్టీ అభిమానులు కార్యకర్తలు తిరుపతి ప్రజలు మనోభావాలు దెబ్బతింటే కాబట్టి అధిష్టానం ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని టిడిపికి గాని జనసేనకు గాని ఎమ్మెల్యే సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కంట్ర లక్ష్మీపతి నాయుడు, ఆర్ సుబ్బరాయులనాయుడు, బి సురేంద్ర నాయుడు, నాగేంద్ర కుమార్, మన్యం శ్రీనివాసులు, జీడీ నాయుడు, మధు యాదవ్ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కిలివేటి రాక



పెళ్లకూరు, మేజర్‌న్యూస్:నేడు పెళ్లకూరులో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పర్యటించనున్నారు. మండల కేంద్రమైన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు మధ్యాహ్నం 3 గంటలకు వై.య.స్సార్ చేయూత నాలుగో విడుత కార్యక్రమం జరగనున్నట్లు ఏపీయం మునిరాజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 24 పంచాయతీల చేయూత పథకం లబ్దిదారులు అందరూ హాజరవ్వాలని వారు తెలిపారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తిరుపతి రూరల్ మండలంలో తుడా చైర్మన్ విస్తృత పర్యటన





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**తిరుపతి రూరల్ మండలంలోఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ పండుగ నిర్వహించారు. మంగళవారం సి.మల్లవరం, పెరుమాళ్ళపల్లి, వేంకటపతి నగర్, గాంధీపురం, పేరూరు పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. అభివృద్ధి పనులను ప్రజలకు తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అంకితం చేశారు. కష్టపడి పనిచేశాం.. అందుకు చేపట్టిన అభివృద్ధే చంద్రగిరి నియోజకవర్గం నిదర్శనమని పేర్కొన్నారు. మరింత బాధ్యతగా పనిచేస్తానని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు. సి.మల్లవరం పంచాయతీలో రూ.5.01 కోట్లు.. అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేశారు. పెరుమాళ్ళపల్లి పంచాయతీలో రూ.14 కోట్లతో చేపట్టిన 106 అభివృద్ధి పనులను తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. పుదిపట్ల పంచాయతీలో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేశారు. రూ.43 లక్షలు డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేశారు. గాందీ పురం పంచాయతీలో రూ.5.50 కోట్ల అభివృద్ధి పనులకు, వేంకటపతి నగర్ పంచాయతీలో రూ.2.96 కోట్ల అభివృద్ధి పనులకు,పేరూరు పంచాయతీ లో రూ.8.85 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అలాగే తుమ్మలగుంట పంచాయతీలో రూ.9.66 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను , చెర్లోపల్లి పంచాయతీలో రూ.4 కోట్ల పనులకు, రామానుజ పల్లిలో రూ.2.26 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు మల్లంగుంట పంచాయతీలో రూ.3 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, ఆయా పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నైనార్ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

- పార్టీలకు అతీతంగా నగరంలోని పలువురు ప్రముఖుల హాజరు
- శ్రీనివాసులు కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్న వైనం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు









తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు పుట్టినరోజు వేడుకలు కర్నాల వీధిలోని గురుకృప సమావేశ మందిరంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాసులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీలకు అతీతంగా నగరంలోని పలువురు ప్రముఖులు హాజరై శ్రీనివాసులకు శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసులు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతు లను ఆకట్టుకున్నాయి. అంతకుముందు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. నగరంలోని పలువురు ప్రముఖులతో పాటు ఫారెస్ట్ అధికారులు అనధికారులు సిబ్బంది ట్రాఫిక్ పోలీసులు వెంకటేష్ బిజెపి నేత గుండాల గోపీనాథ్ రెడ్డి పోనగంటి భాస్కర్, వైసీపీ నాయకులు దొడ్డ రెడ్డి సిద్ధారెడ్డి దుద్యాల బాబు, కాంగ్రెస్ నేత మాగాటి గోపాల్ రెడ్డి కార్పొరేటర్స్ నారాయణ శివ ప్రసాద్ పొన్నాల చంద్ర బిఆర్ఎస్ నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ బలిజ కులస్తులు బంధువులు శ్రేయోభిలాషులు మిత్రులు మీడియా సోదరులు న్యాయవాదులు తిరుపతి ఖాది ఇన్చార్జి విజయ్ కళాకారుడు కల్లూరి చంద్రమౌళి యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## నేడే ఉప ముఖ్యమంత్రిచే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మండలంలో ఉన్న నాడు నేడు పాఠశాలలు పూర్తయిన పాఠశాలు, సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను విద్యుత్ శాఖ ఏడిఈ కార్యాలయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి, వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభో త్సవాలు నిర్వహించడం జరుగుతుందని మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ ల తా బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి వైయ స్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సా ర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

## శ్రీవారి సేవలో రజనీకాంత్ కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య రజనీకాంత్



**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారిని తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ కుమార్తెలు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఐశ్వర్య రజనీకాంత్, సౌందర్య రజనీకాంత్‌లు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.